క్లుప్తంగా

కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభం

బోయినపల్లి: మండలంలోని విలాసాగర్ హైస్కూల్‌లో ఏఐఎఫ్ అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 24 నుంచి మే 23వ తేదీ వరకు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ఏఐఎఫ్ కో ఆర్డినేటర్ శైలజ, ఉపాధ్యాయుడు కట్ట వెంకటహనుమాన్ తదితరులు ఉన్నారు.

బీజేపీ మండల అధ్యక్ష పదవికి 22 నామినేషన్లు



నామినేషన్ వేస్తున్న నంది నరేశ్

ఎల్లారెడ్డిపేట: బీజేపీ మండల అధ్యక్ష పదవికి 22 మంది గురువారం నామినేషన్లు వేశారు. ఇంత పెద్ద మొత్తంలో నామినేషన్లు వేయడం ఇదే తొలిసారి అని పార్టీ సీనియర్ నాయకులు తెలుపుతున్నారు. మండల కేంద్రానికి చెందిన పట్టణ అధ్యక్షుడు నంది నరేశ్, మండల ప్రస్తుత ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డితో పాటు మొత్తం 22 మంది తమ నామినేషన్లను ఎన్నికల అధికారి అడెపు రవీందర్‌కు అందజేశారు. పార్టీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు రాగుల గాల్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్‌నాయక్ తదితరులున్నారు.

రూ.2లక్షల విలువైన సిమెంట్ బస్తాలు అందజేత



ఈవోకు అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

వేములవాడ: వేములవాడ రాజన్న రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు అదానీ సంస్థకు చెందిన ప్రతినిధులు రూ. 2 లక్షల విలువైన సిమెంట్ లోడును గురువారం ఈవో వినోద్‌రెడ్డి ద్వారా అందజేశారు. ఆలయ అభివృద్ధి పనులకు తమ సంస్థ తరఫున మొదటిలోడును అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అయనకు స్వామివారి ప్రసాదం అందించి సత్కరించారు.


ధాన్యం కొనుగోళ్లకు సహకరించాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు విషయంలో కొందరు రైతులు ఇబ్బందులు పడిన మాట వాస్తమేనన్నారు. రెండురోజుల్లో ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేలా కృషి చేస్తామన్నారు. రైతులు సంయమనం పాటించి కొనుగోళ్లకు సహకరించాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీనివాస్, గంట బుచ్చాగౌడ్, బండారి బాల్‌రెడ్డి, ఎడ్ల రాజుకుమార్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

వీర్నపల్లి: మండలకేంద్రంలోని బీరప్ప ఆలయం వద్ద ఉపాధి కూలీలకు యూనియన్ బ్యాంకు సీఎఫ్ఎల్ సిబ్బంది ఎం.శ్రావణ్ కుమార్, అభిషేక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆన్‌లైన్ లావాదేవీలపై అవగా హన ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు, మేట్ రాధానపు లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

పద్మనగర్‌లో అగ్నిప్రమాదం

తంగళ్లపల్లి: మండలంలోని పద్మనగర్ గ్రామ పంచాయతీ ప్రధాన రహదారి పక్కన శ్రీ అభయాంజనేయ రైస్‌మిల్ సమీపంలో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్‌తో మంటలు నార్పడంతో రైస్ మిల్లులోకి మంటల చేరకుండా పెనుప్రమాదం తప్పింది. సమీపంలోని పొలాల్లో వరికొయ్యలు కాల్చేందుకు రైతులు నిప్పుపెట్టగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు.

వంతెన నిర్మాణం పూర్తయ్యేనా?



నిలిచిన హై లెవల్ వంతెన నిర్మాణ పనులు



స్తంభంపల్లి నుంచి కలెక్టరేట్‌కు పాదయాత్రగా వెళ్తున్న ప్రజలు (ఫైల్)

- ఏడాదిగా నిలిచిన గంజివాగు హైలెవల్ వంతెన పనులు
- ఇటీవలే కలెక్టరేట్‌కు స్తంభంపల్లి వాసుల పాదయాత్ర
- ఎమ్మెల్యే సత్యంకు సైతం వినతిపత్రం
- వర్షాకాలంలోపు పూర్తికాకపోతే మళ్లీ కష్టాలే..

బోయినపల్లి: బోయినపల్లి–వేములవాడ ప్రధాన రహదారిలో గంజివాగు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని స్తంభంపల్లి గ్రామస్తులు ఈనెల 16న సిరిసిల్ల కలెక్టరేట్‌కు పాదయాత్రగా తరలివెళ్లి వినతిపత్రం ఇచ్చారు. హైలెవల్ వంతెన పూర్తిచేసి ప్రయాణ కష్టాలు తీర్చాలని రెండ్రోజుల క్రితం ఎమ్మెల్యే సత్యంకు సైతం వినతిపత్రం అందించారు. ఏడాదిగా అర్ధంతరంగా నిలిచిన గంజివాగు హై లెవల్ పనులు ఎలాగైనా చేపట్టాలని గ్రామస్తులు, నాయకులు ప్రయత్నిస్తున్నారు. స్తంభంపల్లి గంజివాగులో లో లెవల్ కల్వర్టు స్థానంలో రూ.1.80 కోట్ల అంచనాలతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 2023 జులైలో నిధులు మంజూరుచేశారు. 2023 ఆగస్టు 29న నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్మాణ పనుల్లో భాగంగా పిల్లర్లు పోశారు. పిల్లర్లపై స్లాబ్‌లు వేయకపోవడంతో హై లెవల్ బ్రిడ్జి పనులు ఆగిపోయాయి. 2024 ఆగస్టులో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించినా పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు.

ప్రయాణం నరకప్రాయం

ఏడాదిగా హైలెవల్ వంతెన పనులు పూర్తికాకపోవడంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. బ్రిడ్జి పరిసరాలు సరిగా లేకపోవడంతో పలు సార్లు ప్రయాణికులు ప్రమాదాలబారినపడ్డారు. వంతెన నిర్మాణంలో భాగంగా వేసిన తాత్కాలిక రోడ్డు గతేడాది వర్షాకాలంలో మూడుసార్లు తెగడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. తాత్కాలిక రోడ్డు తెగిన సమయంలో బోయినపల్లి నుంచి వేములవాడ, వేములవాడ నుంచి బోయినపల్లి వెళ్లే వారు వయా అయ్యోరుపల్లి, రామన్నపేట, దేశాయిపల్లి మీదుగా ఐదు కిలోమీటర్ల మేర అదనంగా ప్రయాణం చేసి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బోయినపల్లి, గంగాధర, వేములవాడ వెళ్లే ప్రయాణికులు రోడ్డు తెగినపుడు చవి చూస్తున్నారు.

బిల్లులు రాలేదని పనులు నిలిపివేత

బ్రిడ్జి నిర్మాణంలో ఆరు పిల్లర్లు వేశారు. పిల్లర్లపై స్లాబ్స్ వేసే పనులు ఏడాదిగా నిలిచిపోయాయి. బ్రిడ్జి పనులు పొందిన కాంట్రాక్టర్ నుంచి సబ్ కాంట్రాక్టర్ పనులు చేపడుతున్నాడు. స్లాబ్‌ల వరకు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో సబ్ కాంట్రాక్టర్ పనులు నిలిపివేసినట్లు చెబుతున్నారు. సుమారు రూ.కోటి మేర బిల్లుల కోసం తిరుగుతున్నట్లు సమాచారం. జూన్‌లో వర్షాకాలం ప్రారంభం కానుండగా వర్షాలు కురిస్తే పనులు మళ్లీ పనులు ఆగిపోయే అవకాశం ఉంది. ఈ లోపే స్లాబ్ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, ప్రజలు ఆరాట పడుతున్నారు.

కలెక్టరేట్‌కు పాదయాత్రగా వెళ్లాం



స్తంభంపల్లిలో హైలెవల్ వంతెన నిర్మాణం పూర్తి చేయాలని గ్రామస్తులంతా ఇటీవల కలెక్టర్ కార్యాలయానికి 20 కిలోమీటర్ల మేర పాదయాత్రగా తరలివెళ్లాం. పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం ఇచ్చాం. అధికారులు స్పందించి పనులు మొదలయ్యేలా చూడాలి.
– బొంగాని అశోక్, స్తంభంపల్లి

వర్షాకాలంలోపు నిర్మించాలి



వర్షాకాలం వచ్చిందంటే పనులు మళ్లీ నిలిచిపోయే అవకాశం ఉంది. వర్షాలు కురిసేలోపు బ్రిడ్జిపై స్లాబ్‌వేసే పనులు పూర్తిచేయాలి. ఈ విషయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు గ్రామస్తులం వినతిపత్రం అందించాం. కలెక్టర్‌తో మాట్లాడి పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు.
– రాచర్ల రాజేశం, స్తంభంపల్లి

పనులు త్వరగా జరిగేలా చర్యలు



స్తంభంపల్లి హైలెవల్ వంతెన పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటాం. ఈ విషయమై కాంట్రాక్టర్‌తో పనులు మొదలు పెట్టాలని సూచిస్తాం. స్లాబ్ నిర్మాణ పనులు జరగాల్సి ఉంది. త్వరగా పనులు జరిగేలా చర్యలు తీసుకుంటాం.
– కే.విష్ణువర్ధన్, పీఆర్, డీఈ, వేములవాడ

పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి



ఎగ్లాస్‌పూర్‌లో పంటను పరిశీలిస్తున్న చల్మెడ నర్సింహారావు

కోనరావుపేట: మండలంలోని ఎగ్లాస్‌పూర్‌లో వడగళ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు అన్నారు. గురువారం పంటనష్టపోయిన వేములవాడ రాములు, పసుల జాన్, మంగళి కొండయ్య రైతుల పొలాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో చైర్మన్లు బండ నర్సయ్య, రామ్మోహన్ రావు, నాయకులు కేంద గంగాధర్, వంశీకృష్ణ, గోపు పర్శరాములు, మల్లేశం, నర్సయ్య, దేవయ్య, రవి, శివతేజ తదితరులు ఉన్నారు.

ఉగ్రదాడులపై సమగ్ర విచారణ జరపాలి



వేములవాడ అర్బన్ : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



వేములవాడ: కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న రాజన్న ఆలయ ఉద్యోగులు

సిరిసిల్లటౌన్: పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు అమానుషంగా చంపిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ డిమాండ్ చేశారు. ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తూ..మృతులకు గురువారం రాత్రి స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళులర్పించి మాట్లాడారు. దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కోడం రమణ, జిల్లా కమిటీ సూరం పద్మ, నాయకులు మిట్టపల్లి రాజమల్లు, సిరిమల సత్యం, నక్క దేవదాస్, కుమ్మరి కిషన్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో వేములవాడ నందికమాన్ చౌరస్తా వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. హిందువులపై దాడులను ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేశ్, చింతపల్లి వెంకటేశ్వరరావు, లింగంపల్లి శంకర్, రాజిరెడ్డి, లక్ష్మణ్, జింక అనిల్, శ్రీనివాస్, సంజీవ్‌రెడ్డి, మధు, అరవింద్, సిలివేణి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

వేములవాడ: పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని నిరసస్తూ రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ సభ్యులు మృతులకు సంతాప సూచకంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం నివాళి అర్పించారు. ఆలయ ఉద్యోగులు కూరగాయల శ్రీనివాస్, నర్సయ్య, భాస్కర్, రమణమూర్తి, నరేందర్, శ్యామ్, రామ్‌కిషన్‌రావు తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పాత బస్టాండ్‌లో గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ పార్లమెంట్ కో–కన్వీనర్ రవీందర్, మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్లకల్చరల్: ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. ధైర్య సాహసాలు, క్రీడలు, సామాజిక సేవ, సైన్స్, టెక్నాలజీ, పర్యావరణం, కళలు, సంస్కృతి వంటి రంగాల్లో ప్రతిభ కనబరిచే 5 నుంచి 18 ఏళ్లలోపు బాలబాలికలు ఈ దరఖాస్తులకు అర్హులుగా పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో జూలై 31లోపు దరఖాస్తులు అందించాలన్నారు.

• ప్రశాంతంగా ఓపెన్ పదో తరగతి పరీక్షలు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: జిల్లాలో ఓపెన్ పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు తెలిపారు. ఉదయం నాలుగు పరీక్ష కేంద్రాల్లో 492 విద్యార్థులకు ఉండగా 439 పరీక్ష రాసినట్లు వెల్లడించారు. మధ్యాహ్నం పరీక్ష కేంద్రాల్లో 72 విద్యార్థులకు గాను 63 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు.

• కోతులదాడిలో రైతుకు గాయాలు

కోనరావుపేట: కనగర్తికి చెందిన రైతుపై కోతులు దాడిచేశాయి. గ్రామానికి చెందిన పుట్ట రాజారాం రెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద కూరగాయల సాగు చేస్తున్నాడు. గురువారం కోతులు పంటపై దాడి చేస్తున్నాయి. వాటిని వెళ్లగొట్టేందుకు ప్రయత్నించగా రైతుపై దాడి చేశాయి. కోనరావుపేటలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స చేయించుకున్నాడు.

• ముగిసిన రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

బోయినపల్లి: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు ముగిశాయి. గురువారం బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు 1240 మందికి గాను 866 మంది హాజరైనట్లు ఎంపీడీవో భీమ జయశీల తెలిపారు. తహసీల్దార్ కాలె నారాయణరెడ్డి, యూనియన్‌బ్యాంక్ మేనేజర్ జీడిపెల్లి మహేందర్, ఎస్బీఐ మేనేజర్ తదితరులు ఉన్నారు.

• చెట్లు కొట్టిన సెస్ సిబ్బందిపై కేసు

ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లిలోని మూడుగుళ్ల వద్ద అనుమతులు లేకుండా చెట్లను కొట్టిన సెస్ సిబ్బందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మండల పంచాయతీ అధికారి జోగం రాజు తెలిపిన వివరాలు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నాటిన మొక్కలు చెట్లుగా ఎదిగాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు విద్యుత్ వైర్లకు అడ్డుగా వస్తున్నాయని సెస్ సిబ్బంది ద్యాప లక్ష్మణ్, దాసరి బాబు అనుమతులు లేకుండా నరికివేశారు. గ్రామ కార్యదర్శి రామకృష్ణ ఫిర్యాదుతో చెట్లను తొలగించిన సెస్ సిబ్బందిపై ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

కాశ్మీర్‌లో ఉగ్రదాడి అమానుషం

ఎల్లారెడ్డిపేట: కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రవాదుల దాడి అత్యంత అమానుషమని కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ సాహెబ్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం మాట్లాడారు. కేంద్ర ఇంటలిజెన్స్ సంస్థలు హెచ్చరించినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోని కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 5కోట్లు, గాయపడిన వారికి రూ.కోటి చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మర్రి వెంకటరెడ్డి, షేక్ మహబూబ్, ముద్రకోల సాయి, ప్రేమ్, పర్శరాములు, అందే బాబయ్య తదితరులు పాల్గొన్నార

భార్యతో గొడవ..

- మామ, బావమరిది దాడి

చందుర్తి: భార్య గొడవపడి పుట్టింటికి వెళ్లగా మామ, బావమరిది దాడిచేసిన ఘటన మండలంలోని సనుగులలో గురువారం జరిగింది. ఎస్సై అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం...కిష్టంపేటకు చెందిన నాగుల రాజు భార్యతో బుధవారం రాత్రి పశువులకు దానపెట్టే విషయంలో గొడవపడ్డారు. దీంతో ఆమె కుమారుడితో కలిసి పుట్టింటికి వెళ్లింది. రాజు సనుగులలో ఉన్న అత్తారింటికి వెళ్లాడు. కోపోద్రిక్తులైన మామ బూర్ల మల్లయ్య, బావమరిది పవన్ రాజుపై కర్రలతో దాడిచేశారు. రాజుకు గాయాలు కాగా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మామ మల్లయ్య, బావమరిది పవన్‌పై కేసు నమో దు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొ న్నారు.

కొదురుపాకలో విద్యుత్ వైరు చోరీ

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక, వెంకట్రావుపల్లి గ్రామ పరిసరాల్లో మూడుచోట్ల 6వేల మీటర్లకు పైగా అల్యూమినియం విద్యుత్ వైర్ చోరీ అయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. వెంకట్రావుపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో సిబ్బంది విద్యుత్ లైన్లు చెక్ చేస్తున్నారు. ఈ క్రమంలో సబ్‌స్టేషన్ వెనకాల 1500 మీటర్లు, కొదురుపాక శ్మశానవాటిక నుంచి డంపింగ్ యార్డు వరకు ఉన్న విద్యుత్ లైన్ 800 మీటర్లు, కొదురుపాక కేడీసీసీ బ్యాంకు వెనుక భాగంలో ఉన్న విద్యుత లైన్ 3,750 మీటర్లు మొత్తం కలిసి 6050 మీటర్ల విద్యుత్ అల్యూమినియం వైరు చోరీ చేశారని విద్యుత్ సిబ్బంది గుర్తించారు. చోరీ అయిన విద్యుత్ వైరు విలువ రూ.60 వరకు ఉంటుందని భావిస్తున్నారు. దీంతో సెస్ ఏఈఈ జి.ప్రశాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పంచాయతీరాజ్ దినోత్సవం



బోయినపల్లి: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయతీరాజ్ శాఖ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జెడ్పీ సీఈవో ఎస్.వినోద్, ఎంపీడీవో భీమ జయశీల, ఎంపీవో ఏ.శ్రీధర్, సూపరింటెండెంట్ జీ. రవీందర్, జేపీ గడ్డం శ్రీనివాస్, టైపిస్ట్ వంశీకృష్ణారెడ్డి, ఈజీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో వీరశైవ లింగాయత్ సభ్యులు పోచమ్మకు బోనాలు తీశారు. వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు సోమ్‌కుమార్, మండల సంఘంసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: పట్టణంలోని ప్రధాన రహదారిపై మటన్ మార్కెట్ వద్ద కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. మెయిన్ రోడ్డు నుంచి పశు వైద్యశాలకు వెళ్లే రహదారిపై కల్వర్టు ధ్వంసమైంది. రెండువైపుల నుంచి వచ్చే వాహనచోదకులు కల్వర్టు వద్ద ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే ఇక్కడ ప్రమాదాలు జరిగి పలువురు గాయపడినట్లు స్థానికులు తెలుపుతున్నారు. ధ్వంసమైన కల్వర్టును మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : రమేశ్ పంచాయతీ కార్యదర్శి, ముస్తాబాద్. సెల్ నెంబర్ 9866964956

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

రజతోత్సవ సభకు తరలిరండి



వేములవాడ రూరల్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడరూరల్: ఈనెల 27న వరంగల్‌లోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలని ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి కోరారు. వేములవాడ పరిధిలోని 1,2, 3 వార్డులలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు గుడిసె సదానందం,మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్, నల్ల సతీశ్ రెడ్డి, గుడిసె అనిల్, మెట్ట దేవానందు, జనార్దన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, పురుషోత్తం, మనోజ్, సుదగోని బాల య్య, కొమురయ్య, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: బీఆర్ఎస్ రజతత్సవ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం పర్యటించిన అనంతరం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధ వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు ఉడతల వెంకన్న, కమటం రాములు, ఏనుగుల బుచ్చయ్య, బిల్లవేని పరుశురాం, గొట్టపర్తి పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

సభాప్రాంగణం పరిశీలన

ఎల్లారెడ్డిపేట: ఈనెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరగనుండగా పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, సెస్ మాజీ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, ఉద్యమకారుడు అందె సుభాష్ తదితరులు సభాస్థలిని పరిశీలించారు. ఏర్పాట్లపై అక్కడి నాయకులను అడిగి తెలుసుకున్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన



వేములవాడ అర్బన్: విద్యార్థులను అభినందిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



గంభీరావుపేట: విద్యార్థులను సన్మానిస్తున్న అధికారులు

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు హేమంత్ ఏంఎల్టీ, ఆదిల్ షారిప్ ఎల్ఎండీటీలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. వీరిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మొదటి, రెండో ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడంపై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం అభినందించారు. ఎల్లారెడ్డిపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాల్‌రాజ్ కూతురు శ్రీనిధి ఇంటర్ ఫస్టియర్‌లో అత్యధిక మార్కులు సాధించడంతో ఎమ్మెల్యే అభినందించారు. ఎల్లారెడ్డిపేట జూనియర్ కాలేజీ విద్యార్థి ఎండీ రిహాన్ 982 మార్కులు సాధించి టాపర్‌గా నిలవడంతో పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

గంభీరావుపేట:గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల ఇంటర్మీడియట్ అధికారులు శ్రీనివాస్, జన్మోహన్‌రెడ్డి గురువారం అభినందించారు. బైపీసీ విభాగంలో కీర్తన 989, ఎంపీసీ విభాగంలో అర్చన 922, సీఈసీలో 728 మార్కులు సాధించిన శ్రీజ, హెచ్ఈసీలో 749 మార్కులు సాధించిన మీనాక్షిని సన్మానించారు. వీరితో పాటు ప్రథమ సంవత్సర విద్యార్థులు మల్లైఖ, మనీష, సౌమ్య, నందినిలను అభినందించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు గజానంద్, శ్రీనివాస్, వెంకన్న, లింగం, కవిత పాల్గొన్నారు.

వేములవాడరూరల్: వేములవాడ పరిధి శాత్రాజుపల్లికి చెందిన విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించగా వారిని సన్మానించారు. గుడిసె జశ్వంత్ సెకండ్ ఇయర్ బీపీసీలో 968/1000, మూలే జశ్వంత్ సెకండియర్‌లో 963/1000, గుడిసె రిశాంత్ ఫస్టియర్ ఎంపీసీలో 446/470 మార్కులు సాధించారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు వనపర్తి మల్లేశం, వివిధ సంఘాల నాయకులు రాజేశం, స్తంభంపెల్లి తిరుపతి, వనపర్తి జగన్, చెర్ల రమేశ్, పాశం కిషన్, గుడిసె మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్ర'జల' కష్టాలు

- గంభీరావుపేట 9వ వార్డులో తాగునీటి కటకట



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

గంభీరావుపేట: మండల కేంద్రంలోని 9వ వార్డు ప్రజలు తాగునీటి కోసం నానా తిప్పలు పడుతున్నారు. రాత్రింబవళ్లు నీటి కోసం గంటల తరబడి కష్టపడాల్సి వస్తోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం కాలనీవాసులు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తూ తమ తాగునీటి గోసను వెల్లబోసుకున్నారు. విషయం తెలుసుకున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరిప్రియ కాలనీకి వెళ్లి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని కాలనీవాసులతో చెప్పారు.

నిధులు మంజూరుపై హర్షం

రుద్రంగి: మండలకేంద్రంలో ఎమ్మార్సీ భవన నిర్మాణానికి నిధులు సరిపోలేదు. ఎమ్మెల్యే, శ్రీ నివాస్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి రూ.7.9 లక్షలు ప్రొసీడింగ్ అందించారు. మండలకేంద్రంలో మాజీ జెడ్పీటీసీ గట్ల మీనయ్య ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.